ఎన్నికల ఏర్పాట్లలో ఇబ్బందులు రానీయొద్దు

కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మం, మార్చి 20: స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా చర్యలు తీసుకోవాలని కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. పోలింగ్, కౌంటింగ్ రోజుల్లో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం రూరల్ మండంలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలను బుధవారం ఆయన పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏ ప్రదేశంలో ఏర్పాటు చేయాలో, అందుకు ఎలాంటి ఏర్పాట్లు కావాలో అనే అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఖమ్మం ఏసీపీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్

వైరాటౌన్, మార్చి 20 : పార్లమెంటు ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ముఖ్య పార్టీల నేతలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పార్టీ నేతలు సహకరించాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ కేవీ శ్రీనివాస్, ఆయా పార్టీల ముఖ్యనేతలు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనుల్లో నాణ్యత డొల్ల

పనులకు కాంట్రాక్టర్ వినియోగించిన దుబ్బ ఇసుక

రఘునాథపాలెం, మార్చి 20: 'పనులు దక్కించుకున్నా.. నేను చేసినవే పనులు.. నేను చెప్పినవే లెక్కలు..' అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడు ఓ కాంట్రాక్టర్. అధికారుల పర్యవేక్షణ లోపం సదరు కాంట్రాక్టర్‌కు కలిసొచ్చినట్లయింది. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్వయంగా కేటాయించిన నిధులకు సంబంధించిన పనులు డొల్లతనంగా సాగుతున్నాయి. ఇటీవల బల్లేపల్లి పర్యటనలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధి గణేశ్ టౌన్‌షిప్‌కు వచ్చిన మంత్రికి స్థానికులు డ్రైనేజీ సమస్యను వివరించారు. తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. డ్రైనేజీ నిర్మాణానికి రూ.7 లక్షల నిధులు కేటాయించారు. అయితే సదరు డ్రైనేజీ పనులను చేజిక్కించుకున్న కాంట్రాక్టర్.. తన ఇష్టానుసారంగా పనులు చేపడుతుండడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుబ్బ ఇసుకతో పనులు చేస్తుండటాన్ని గుర్తించి ప్రశ్నిస్తే నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నాడని స్థానికులు అంటున్నారు. దీంతో పనుల్లో నాణ్యత లేమి, కాంట్రాక్టర్ తీరు గురించి స్థానికులు 'నమస్తే' దృష్టికి తీసుకొచ్చారు. అయితే, సదరు కాంట్రాక్టర్ పనుల చేపడుతున్న సమయంలో సంబంధిత అధికారులు అటుగా కన్నెత్తి కూడా చూడకపోవడం గమనార్హం. దీంతో కాంట్రాక్టర్ తన ఇష్టానుసారంగా పనులు చేపడుతున్నాడు.

జిల్లాపై ఉపరితల ద్రోణి ప్రభావం

ఖమ్మంలోని వైరా రోడ్డులో కురుస్తున్న వర్షం

ఖమ్మం వ్యవసాయం, మార్చి 20: ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావం జిల్లాపై పడింది. దీంతో బుధవారం జిల్లా వ్యాప్తంగా వాతావరణంలో మార్పు కన్పించి అక్కడక్కడా చిరు జల్లులు కురిశాయి. గడిచిన వారం రోజులుగా జిల్లాలో గరిష్ఠ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఒక దశలో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీల వరకు చేరుకుంది. అయితతతే తభూ ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇప్పటికే ఆకాల వర్షాలు, వడగండ్ల వానాలు కురుస్తున్న విషయం విదితమే. అందులో భాగంగా బుధవారం తెల్లవారుజాము నుంచే జిల్లాల్లోని కొని ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలలు వీచాయి. మధ్యాహ్నం వేళలలో ఖమ్మం నగరంలోనూ, శివారు ప్రాంతాల్లోనూ, వైరా, సత్తుపల్లి, మధిర డివిజన్లనూ అక్కడక్కడా చిరుజల్లులు కురిశాయి. దీంతో వరిపంట సాగు చేసిన రైతులు ఆందోళనకు గురయ్యారు. కల్లాల్లో ఆరబెట్టుకున్న మిర్చిపంటను కాపాడుకునేందుకు గ్రామాల్లో రైతులు పరుగులు పెట్టారు. రైతులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు బుధవారం 30 వేల బస్తాలు తీసుకొచ్చారు. అయితే వర్షం కురిసే సమయానికి కాంటాలు, తోలకాలు ప్రారంభం కావడంతో రైతులు ఉపిరి పీల్చుకున్నారు. కొద్ది రోజులుగా అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న జిల్లా ప్రజలు తాజాగా చల్లబడిన వాతావరణంతో ఉపశమనం పొందారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు ఉండాలి : కలెక్టర్

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం రూరల్, మార్చి 20: పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఉండాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. మండలంలోని పెద్దతండా, మద్దులపల్లి, పొన్నెకల్ పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. పోలింగ్ కేంద్రాలలో తాగు-వాడుక నీరు, విద్యుత్, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ తదితర కనీస వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. పాలేరు డివిజన్ ఎన్నికల అధికారి ఎం.రాజేశ్వరీ, పీఆర్ ఎస్ఈ చంద్రమౌళి, ఈఈ వెంకటరెడ్డి, విద్యాశాఖ ఈఈ నాగశేషు, ఎంపీడీవో ఎస్.కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంఈవో శ్యాంసన్ తదితరలు పాల్గొన్నారు.

వృద్ధులకు ఇంటివద్ద నుంచే ఓటుహక్కు : ఆర్డీవో

మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాస్

సత్తుపల్లి, మార్చి 20 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 80 ఏళ్లు పైబడిన వృద్ధులు తమ ఇంటివద్ద నుంచే ఓటుహక్కును వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు వేసవికాలంలో రావడంతో పోలింగ్‌కేంద్రాల వద్ద తాగునీటి సదుపాయం, టెంట్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. చనిపోయిన వారి ఓట్లను తొలగిస్తామని సూచించారు. ఎన్నికలు సజావుగా సాగేలా అఖిలపక్ష నాయకులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ యోగేశ్వరరావు, అఖిలపక్ష నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి, గోలి శ్రీనివాసరెడ్డి, పసుమర్తి చందర్‌రావు, బొంతు భాస్కరరావు, కొలిక పోగు సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

'పిచ్చుకలే రైతులకు నిజమైన నేస్తాలు'

ప్రసంగిస్తున్న వాకర్స్ సభ్యులు

ఖమ్మం సిటీ, మార్చి 20: పిచ్చుకలే రైతులకు నిజమైన నేస్తాలని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా గ్రౌండ్‌లోని చెట్లపై పక్షులకు గూళ్లు, మట్టి చిప్పల్లో నీళ్లు, వరి కంకులను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిచ్చులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి భాద్యత అని అన్నారు. వెంకట్, రాకం శ్యామ్‌బాబు, దామోదర్‌రెడ్డి, డాక్టర్ సీతయ్య, శైలేంద్ర, సత్యం, ఉపేందర్, ఉమాకర్, సౌజన్య, వరలక్ష్మి, లలిత, సత్యవతి, పద్మ పాల్గొన్నారు.

సత్తుపల్లి టౌన్, మార్చి 20: రైతునేస్తం పిచ్చుకల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుందని, వాటి ఉనికిని కాపాడుతూ జీవవైవిధ్యాన్ని, సహజ ఆహారపు గొలుసులను సంరక్షించడానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని ప్రముఖ పర్యావరణవేత్త, గ్రీన్ వారియర్, జీవవైవిధ్య బోర్డు సభ్యుడు జేవీఎస్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జేవీఆర్ డిగ్రీ కళాశాలలో కళాశాల ఎకో క్లబ్, లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ దారా కృష్ణారావు, సత్తుపల్లి క్లబ్ అధ్యక్షుడు దొడ్డా కృష్ణయ్య, కళాశాల ఎకో క్లబ్ కన్వీనర్ జి.వీరన్న, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పానెం రామచందర్‌రావు, రాంబాబు, పీర్ సాహెబ్, రవికుమార్, ప్రభావతి, మురళి, ఎకో క్లబ్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కారేపల్లి క్రాస్‌రోడ్‌లో వాహన తనిఖీలు

వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

కారేపల్లి, మార్చి 20 : మండల పరిధిలోని కారేపల్లి క్రాస్‌రోడ్‌లో లోక్‌సభ ఎన్నికల విధుల్లో భాగంగా ఏర్పాటు చేసిన అంతర్‌జిల్లా చెక్‌పోస్ట్ వద్ద బుధవారం సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఖమ్మం-ఇల్లెందు ప్రధాన రహదారిపై వెళ్లే ప్రతి వాహనాన్ని ఆపి క్షణ్ణంగా తనిఖీ చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల బ్యాగులు, సంచులను తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50 వేల కంటే ఎక్కువ నగదు వెంట ఉంటే తప్పనిసరిగా అందుకు సంబంధించిన ఆధారాలు ఉండాలని లేకుంటే డబ్బును ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం సీజ్ చేస్తామని పోలీస్ అధికారులు తెలిపారు. చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ సిబ్బందికి వాహనదారులు సహకరించాలని కోరారు.

ట్రంక్‌రోడ్డులో చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఆర్‌జేసీ కృష్ణ

ఖమ్మం, మార్చి 20: ఖమ్మం ట్రంక్‌రోడ్డులోని ఆర్జేసీ కళాశాల సమీపంలో ఫోర్ వీలర్స్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఖమ్మం ఏఎంసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు గుండాల కృష్ణ బుధవారం ప్రారంభించారు. అసోషియన్ బాధ్యులు హరినాథ్, కేసగాని రవి, పొన్నూరు లక్ష్మణ్, కేవీ చారి, బుజ్జి, భాస్కర్, ఇబ్రహీం, పాషా పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ప్రతిష్ఠ

ఎర్రుపాలెం, మార్చి 20: మండలంలోని మామునూరు శివారులో సింహాద్రి అప్పన్న ఆలయం వద్ద బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం జరిగింది. భక్తులు ధ్వజస్తంభానికి పూజలు చేశారు. అన్న ప్రసాదం స్వీకరించారు.

వాహనాల తనిఖీ

కూసుమంచి (నేలకొండపల్లి), మార్చి 20: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నేలకొండపల్లిలో వాహనాలను ఎన్నికల అధికారి వేణుమనోహర్ బుధవారం తనిఖీ చేశారు. వాహనదారులతో మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నన్ని రోజులపాటు డబ్బు, మద్యం రవాణాపై నిఘా పెట్టామన్నారు. తగిన ఆధారాలు లేకుండా రూ.50వేలకు మించిన నగదు ఉన్నట్లయితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

నేడు, రేపు 'శ్రీచైతన్య మహోత్సవ్'

వివరాలు వెల్లడిస్తున్న కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్

ఖమ్మం రూరల్, మార్చి 20: మండలంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 21, 22 తేదీల్లో 'శ్రీచైతన్య మహోత్సవ్-2024' పేరుతో నేషనల్ ఫెస్ట్ ఉంటుందని కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు. కళాశాలలో బుధవారం విలేకరుల సమావేశంలో ఇలా వివరాలు వెల్లడించారు. ఇతర కళాశాలల నుంచి దాదాపు 500 మంది విద్యార్థులు పాల్గొంటారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ వీపీ గౌతమ్, అతిథులుగా స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ఎ.పుల్లయ్య పాల్గొంటారు. 22న సాయంత్రం జరిగే ముగింపు వేడుకలో ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి పాల్గొంటారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి గీతిక, డైరెక్టర్ శ్రీవిద్య, సీఈవో శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఫ్లయింగ్ స్క్వాడ్‌లలో మార్పులు

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 20: పదో తరగతి పరీక్షల నిర్వహణను కలెక్టర్ నిశితంగా పరిశీలిస్తున్నారు. దీనిలో భాగంగా పరీక్షల పర్యవేక్షణలో భాగమైన ఫ్లయింగ్ స్క్వాడ్‌ల విషయంలో ఇద్దరిని తొలగించాలని డీఈవోని ఆదేశించారు. ఈ నేపథ్యంలో బుధవారం పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్‌తో డీఈవో చర్చించి మరో ఇద్దరిని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందంలో నియమించారు. అర్బన్, సత్తుపల్లి ఎంఈవోలను విధుల నుంచి తొలగించారు. వైరా, కొణిజర్ల ఎంఈవోలైన వెంకటేశ్వరరావు, శ్యాంసన్‌లకు విధులు అప్పగించారు.

రోడ్డు సైడ్ సెంటర్లలో అప్రమత్తంగా ఉండాలి..

రోడ్డుకు దగ్గరగా ఉండే టెన్త్ పరీక్షల కేంద్రాల్లో అప్రమత్తంగా ఉండాలని, సీఎస్, డీవోలను డీఈవో ఆదేశించారు. ఈ మేరకు బుధవారం జూమ్ ద్వారా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిబ్బంది సెల్‌ఫోన్లతో హాజరవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, నిబంధనలు పాటించకపోతే చర్యలుంటాయని స్పష్టం చేశారు.

సీతారాముల ఆలయ ప్రతిష్ఠ

వేంసూరు, మార్చి 20 : మండలంలోని బీరాపల్లిలో శ్రీకోదండసీతారాముల స్వామి, లక్ష్మణ, ఆంజనేయ శీలాపరమేశ్వర(బొడ్రాయి), శిలాధ్వజ ఆంజేయ స్వామి శివలింగ, నందీశ్వర ప్రతిష్ఠ మహోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి పూజలు నిర్వహించి అన్నదానాన్ని ప్రారంభించారు.

సూరంపల్లి రామారావుకు పరామర్శ

కొణిజర్ల, మార్చి 20: జిల్లా కాంగ్రెస్ నాయకుడు సూరంపల్లి రామారావు ఏఐజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఆయన్ని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్య చికిత్స అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు.

'అంకమ్మతల్లి' ఆలయానికి రూ.లక్ష వితరణ

రఘునాథపాలెం, మార్చి 20: ఖమ్మం కైకొండాయిగూడెం ప్రధాన రహదారిపై ఉన్న శ్రీ అంకమ్మ, శ్రీమహాలక్ష్మమ్మ, శ్రీవద్దిరావమ్మ అమ్మవార్ల దేవాలయ పునః నిర్మాణానికి ఖమ్మం నగరానికి చెందిన లక్ష్మీ నర్సింహా గ్రానైట్స్ యజమాని మల్లెల మన్మథరావు - రేణుక దంపతులు బుధవారం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేశారు. కనకమహాలక్ష్మి గ్రానైట్ యజమాని రూ.10 వేలు అందించారు.

డెడ్ స్టోరేజీకి పాలేరు జలాశయం

కూసుమంచి, మార్చి 20: పాలేరు జలాశయం ప్రస్తుతం డెడ్ స్టోరేజీ స్థితికి చేరింది. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి మట్టం 23 అడుగులు కాగా బుధవారం సాయంత్రానికి 8.20 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 2.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.6 టీఎంసీలు మాత్రమే ఉంది. రోజుకు 135.45 క్యూసెక్కులు మిషన్ భగీరథకు వెళ్తున్నాయి. మరికొన్ని రోజుల్లో నీటిమట్టం ఐదు అడుగులకు చేరుకోనున్నది. అదే జరిగితే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా జలాలను తీసుకురావాల్సి ఉంటుంది.

గర్భిణులకు సీమంతాలు

వైరాటౌన్, మార్చి 20 : వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్-2 నంబూరు మధుసూదన్‌రావు మాట్లాడుతూ వైరా, కొణిజర్ల సెక్టార్లలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో 27మంది గర్భిణులకు రూ.20 వేలు విలువ చేసే చీరె, సీమంతం కిట్టును అందజేసినట్లు తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KALLUR** Branch Rep. by its Branch Manager it is stated that one **Malisetti Rajesh** S/o. Narasimha Rao, Aged : 43 Years, **Occ:** Agriculture, **R/o.** H.No. 3-60/1, Khammampadu Village, Madhira mandal, Khammam District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

Vacant house site to an extent of 97 Sq.yards OR 81.01 Sq. Meters bearing Sy.No. 220/A, situated at Khammampadu village, Madhira mandal, Khammam District bounded by : **EAST :** Place of Dasari Venkateswara Rao, **SOUTH :** Road, **WEST :** Own Land of Malisetti Rajesh, **NORTH :** Land of Kancham Krishna.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:10.03.2024

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KALLUR** Branch Rep. by its Branch Manager it is stated that one Smt. **Khambampati Satyavathi** W/o. Nageswara Rao, Aged : 34 Years, **Occ:** House wife, **R/o.** H.No. 5-27,Raghunadhagudem Village, Kallur mandal, Khammam District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

Vacant house site to an extent of 242 Sq.yards OR 202.34 Sq. Meters bearing Sy.No. 326/U, Near H.No. 14-2/2, situated at Vidyanagar Road, Kalluru village, and madnal, Khammam District bounded by : **EAST :** 10 feet width Road, **WEST:** Place of Kota Sanjeeva rao, **NORTH :** Place of Ubbana Ravi Kumar, **SOUTH:** Place of Varaka Seetha Ratna Kumari.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:16.03.2024

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -1 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది పెద్దమ్మాలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **యాట శ్రీదేవి** W/o : శ్రీనివాసరావు, **వయస్సు :** 40సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం.2-55/1, ముక్కాలగూడెం, కామంచికల్ గ్రామము, రఘునాథపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

పైద్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా , ధమునాథపాలెం మండల పరిధిలోని కామంచికల్ రెవిన్యూ పరిధిలోని కామంచికల్ గ్రామనంతం నందు గల అసెస్మెంట్ నెం. 645, H.No. 2-55/1, విస్తీర్ణము : 477.32 చ॥గ॥ లేక తత్సమానం : 399-10చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం.578/2024,** విస్తీర్ణము : గల స్థలములో నిర్మాణము కాబడి యున్న RCC Roof house నిర్మాణ వైశ్యాం : 339-22 చ॥అ॥, G.I. Sheet Roof House నిర్మాణ వైశ్యాం : 544.12,చ॥అ॥, RCC Roof Toilets నిర్మాణ వైశ్యాం : 39.37 చ॥అ॥ మరియు అందు గల శానిటరీ, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ సహితమగా గల ఈ దాన స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు :** వై. ఆదినారాయణ గారి ఇల్లు, **పడమర :** గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** గ్రామపంచాయితీ రోడ్డు, **దక్షిణము :** యాట లక్ష్మనారాయణ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -1 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **గుగులోత్ వెంకటేశ్వర్లు** S/o : సోమ్లు, **వయస్సు :** 28సం॥లు, **వృత్తి :** వ్యవసాయం, **నివాసం :** ఇ.నెం.6-46, లాలసింగ్ తండ, గ్రోళ్లపల్లి, కూసుమంచి మండలం, కామంచికల్ గ్రామము, రఘునాథపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

పైద్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా , కూసుమంచి రెవిన్యూ మండల పరిధిలోని గ్రిగోళ్ళపల్లి రెవిన్యూ పరిధిలోని లాలసింగ్ తండ గ్రామపంచాయితీ పరిధిలోని , లాలసింగ్ తండ గ్రామ కంకటము నందు గల (అసెస్మెంట్ నెం. 478), RCC House No. 5-3,విస్తీర్ణము : 316-55 చ॥గ॥ **డాక్యుమెంట్ నెం.788/2024,** RCC Buildup Roof Area Including Toilet ఏరియా : 336-49 చ॥అ॥, AC Sheet Roof Area : 220.38 చ॥అ॥ మరియు శానిటరీ సమస్త ఫిట్టింగ్స్ గలట్టి స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు :** GP Road, **పడమర :** House of G.Hacha, **ఉత్తరం :** House of G Srinu, **దక్షిణము :** House of G Venkanna.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఇద్దరు విలేకరులపై కేసు

కారేపల్లి, మార్చి 20: పాఠశాల ఉపాధ్యాయుడిని బెదిరింపులకు పాల్పడిన ఇద్దరు విలేకరులపై కారేపల్లి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. వివరాల్లోకెళ్తే.. కారేపల్లి బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో గణపారపు వెంకటేశ్వర్లు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఖమ్మంకు చెందిన జీ.వెంకటేశ్వర్లు, జే.వెంకటేశ్వర్లు అనే ఇద్దరు తాము విలేకరులమని(నమస్తే తెలంగాణ కాదు) చెప్పి పాఠశాలకు వచ్చారు. ఉపాధ్యాయుల హాజరుపట్టిక, సెలవుల దరఖాస్తులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవి ఇవ్వకూడదని ఉపాధ్యాయుడు చెప్పినా వినకుండా బలవంతంగా హాజరు రిజిస్టర్, సెలవు చీటీలను ఫొటోలు తీసుకొని వెళ్లారు. తనను బెదిరింపులకు గురిచేసి దౌర్జన్యం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేటగాళ్లపై కేసు నమోదు

కారేపల్లి, మార్చి 20: అడవి జంతువును వేటాడి హతమార్చిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సింగరేణి ఫారెస్ట్ రేంజ్ అధికారి సిద్దార్థరెడ్డి తెలిపారు. స్థానిక అటవీశాఖ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని చీమలపాడు అటవీప్రాంతంలో జైత్రాంతండాకు చెందిన పడిగ అంజి ఉచ్చులు అమర్చి కొండగొర్రెను వేటాడాడు. స్థానికుల సమాచారం అటవీశాఖ అధికారులు అక్కడకు వెళ్లి విచారణ చేయగా అంజి ఇంట్లో రెండు కేజీల అడవిజంతువు మాంసం లభించింది. తనతోపాటు మరో ముగ్గురు కూడా అటవీ జంతువుల వేటలో పాల్గొన్నారని ఒప్పుకున్నట్లు చెప్పారు.

చెక్‌పోస్టు ఏర్పాటు

పెనుబల్లి, మార్చి 20 : లోక్‌సభ ఎన్నికల నేపథ్య